నేడు తాగునీటి సరఫరాలో అంతరాయం

భద్రాచలం, ఏప్రిల్ 4: పట్టణంలో శుక్రవారం తాగునీటి సరఫరాలో స్వల్ప అంతరాయం కలుగుతుందని, పట్టణ ప్రజలు సహకరించాలని మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగనాయకుల గుట్ట పంప్ హౌస్ మోటార్ మరమ్మతులకు గురి కావడంతో తాగునీటి సరఫరా కేవలం 30 నుంచి 40నిమిషాలు మాత్రమే జరుగుతుందన్నారు. ప్రజలు తాగునీటి అవసరానికి మాత్రమే నీటిని వాడుకోవాలని ఆయన సూచించారు.

ప్రవేశాలకు గడువు పొడిగింపు

మణుగూరు టౌన్, మార్చి 18: మణుగూరు ఏరియాకు చెందిన సింగరేణి కుటుంబాల వారు, ప్రభావిత, పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ఇస్తున్న ఉచిత శిక్షణకు ఏప్రిల్ 15 వరకు గడువు పొడిగించినట్లు ఏరియా అధికారులు గురువారం తెలిపారు.

'టెట్'పై స్పష్టత ఇవ్వాలి'

పాల్వంచ, ఏప్రిల్ 4: ఉపాధ్యాయుల ప్రమోషన్లకు ఆటంకంగా మారిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) విషయంలో ఎవరికి మినహాయింపు ఉన్నదనే అంశంపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు పాత పాల్వంచ, కేటీపీఎస్ తదితర పాఠశాలలను గురువారం ఆయన సందర్శించి అక్కడి ఉపాధ్యాయులతో మాట్లాడారు.

రేపటి నుంచి క్రికెట్ టోర్నీ

దమ్మపేట, ఏప్రిల్ 4 : ఈ నెల 6 నుంచి మండలంలోని అంకంపాలెంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు పైడి సాయికుమార్ గురువారం తెలిపారు. టెన్నిస్ బాల్‌తో నిర్వహించే ఈ టోర్నీ నాకౌట్ పద్ధతిలో జరుగుతుందని, మొదటి బహుమతి రూ.30,116/-, రెండవ బహుమతి రూ.20,116/-, మూడవ బహుమతి రూ.10,116/-, నాల్గవ బహుమతి రూ.5,116/- లతో పాటూ బెస్ట్ బ్యాట్స్‌మెన్, బౌలర్, ఆల్ రౌండర్ వంటి పలు కన్సలేషన్ బహుమతులు అందిస్తామన్నారు.

BEFORE THE LAND ACQUISITION, REHABILITATION AND RESETTLEMENT AUTHORITY FOR THE STATE OF TELENGANA: AT HYDERABAD.
LAOP.NO.181/2021
Between:
Buddaraju Buchi Venkata Krishnam Raju ...Petitioner/Claimant No.7
Datla Sujatha ...Petitioner/Claimant No.8
Dantuluri Rajani ...Petitioner/Claimant No.9
And
The LAO cum Sub- Collector, Bhadrachalam. ...Referral Authority
1) Bandi Renuka W/O Venkat Rao ... Claimant No. 16
2) Kurapati Venkateswarlu S/O Veerabhadraiah ... Claimant No.17
3) Nunna Naga Sravani W/O Rama Krishna ... Claimant No.18
4) Ravula Mallesh S/O Malsuuru ... Claimant No.20
5) Kurri Venkateswarlu S/O Muthaiah ... Claimant No. 28 & 29 & 35
6) Bolloju Brahma Chary S/O Ayodhya ... Claimant No. 30 & 36
7) Nagelli Prabhavathi W/O Venkanna ... Claimant No.31 & 37
8) Thanda Sammakka W/O Srinu ... Claimant No.32
9)Batta Vijayamma W/O Yesubabu ...Claimant No.34
(Claimant No 28,29 & 35; 30 & 36; 31&37 are one and the same)
All are R/O Ramanujavaram Village of Manuguru Mandal, Bhadradri Kothagudem District.
Take notice that, the Hon'ble Authority passed orders in I.A.No 143/2024, dated 21-02-2024 issuing the present notice to you by way of paper publication. Hence I hereby informing you should come and present the Hon'ble Authority on 19-04-2024 at about 10.30 A.M either by person or through your counsel without fail; otherwise the Hon'ble Authority will be take appropriate steps against you. Hence to take notice accordingly.
Sri. VEMULAPALLI KISHORE KUMAR, ADVOCATE
OFFICE AT H.NO 8-84, ROAD NO.3, GAUTHAM NAGAR, DILSHUKHNAGAR, HYDERABAD-500 060, 9948714849
Date: 04-04-2024

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★Experienced Supervisors Needed.
1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663.
NT-10287-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎంపీగా రూ.10 వేల కోట్ల నిధులు తెచ్చా

పార్లమెంట్‌లో ప్రజల పక్షాన నిలబడింది తెలంగాణ ఎంపీలే..
రాష్ట్ర ప్రజల మద్దతు తెలంగాణ రథసారథి కేసీఆర్‌కే ఉంది..
కొత్తగూడెం సన్నాహక సమావేశంలో ఖమ్మం ఎంపీ నామా

మాట్లాడుతున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్‌లో ప్రజల పక్షాన నిలబడింది తెలంగాణ ఎంపీలు మాత్రమేనని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన కొత్తగూడెంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం పార్లమెంట్ ఎన్నికల కొత్తగూడెం నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజల మద్దతు ఎప్పుడూ తెలంగాణ రథసారథి కేసీఆర్‌కే ఉంటుందని స్పష్టం చేశారు. రెండుసార్లు ఎంపీగా గెలిచిన తాను.. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు తెచ్చానని గుర్తుచేశారు. జాతీయ రహదారులు తెచ్చిన ఘనత బీఆర్ఎస్ ఎంపీలదేనని స్పష్టంచేశారు. తనపై నమ్మకంతో పార్టీ అధినేత కేసీఆర్ తనకు మరోసారి ఖమ్మం నుంచి పోటీచేసే అవకాశం కల్పించారని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలూ తనకు మద్దతుగా ఉంటారని స్పష్టం చేశారు. తనకు ఎవరూ పోటీ లేరని తేల్చిచెప్పారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇంత వరకు అభ్యర్థినే ప్రకటించలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలంటూ ఊదరగొట్టిన కాంగ్రెస్.. ఒక్క గ్యారెంటీ అమలుకే బొక్కబోర్లా పడిందని దుయ్యబట్టారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రాలేదని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ వచ్చిన కొద్ది రోజుల్లో నీటి సమస్య అందరికీ కన్పిస్తోందని అన్నారు. సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, తాగునీళ్లు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. ఈ యాసంగిలో రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల్లో పంటలు ఎండి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ప్రకటించిన పరిస్థితి లేదని విమర్శించారు. వరి పంట బోనస్ హామీని అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడడం ఖాయమని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. నామా నాగేశ్వరరావు మళ్లీ ఎంపీగా గెలవడం ఖాయమని అన్నారు. కాపు సీతాలక్ష్మి, జేవీఎస్ చౌదరి, బాదావత్ శాంతి, భూక్యా సోనా, కొల్లు పద్మ, కొట్టి వెంకటేశ్వర్లు, సంకుభావన అనుదీప్, మోరె భాస్కర్, బత్తుల వీరయ్య, దామోదర్, కొలాపురి ధర్మరాజు, తపస్వి సింధు, యాకూబ్‌పాషా, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

జిల్లా అధికారుల సమీక్షలో ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ సూచించారు. కలెక్టర్ ప్రియాంక, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, డీఎఫ్‌వో కృష్ణాగౌడ్‌లతో కలిసి భద్రాద్రి ఐడీవోసీలో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో తాగునీటి వనరులు, నీటి లభ్యత గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను కూడా గుర్తించాలన్నారు. కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. ఇప్పటికే అన్ని గ్రామాలను సందర్శించి తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించామన్నారు. గొత్తికోయల గ్రామాల్లో కూడా సోలార్ బోర్లు వేసినట్లు చెప్పారు. ఇంకా మిగిలిన గ్రామాలకు కూడా నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. అదనపు కలెక్టర్ విద్యాచందన, వివిధ శాఖల జిల్లా అధికారులు కే.శ్రీనివాసరావు, సదాశివకుమార్, తిరుమలేశ్, శ్రీనివాసరెడ్డి, ప్రసూణారాణి, బాలు, చంద్రమౌలి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషలాఫీసర్‌ను కలిసిన ఆర్డీవో

సారపాక, ఏప్రిల్ 4: జిల్లాలో మంచినీటి సమస్య ఉన్న గ్రామాలను పర్యవేక్షించేందుకు నియమించిన స్పెషలాఫీసర్ సురేంద్రమోహన్‌ను సారపాక ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో భద్రాచలం ఆర్డీవో దామోదరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలకుండీ ఇచ్చి స్వాగతం పలికారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

రన్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం కొత్తగూడెంలో నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని, రన్‌ను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. 'ఐ ఓట్ ఫర్ ష్యూర్' పేరిట జరిగిన ఈ ర్యాలీ పోస్టాఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా మార్కెట్ యార్డు వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రతీ పౌరుడికీ సమాన విలువ కలిగిన ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పించిందని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, డీఆర్‌డీవో విద్యాచందన పాల్గొన్నారు.

భద్రాచలం, ఏప్రిల్ 4: పట్టణంలోని కూనవరం రోడ్డులో గల సరోజిని వృద్ధాశ్రమంలో గురువారం వృద్ధులకు ఐసీడీఎస్ సీడీపీవో సవ్యశ్రీ ఆధ్వర్యంలో ఓటుపై అవగాహన కల్పించారు. తొలుత పట్టణంలోని తాతగుడి సెంటర్ నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీని నిర్వహించారు.

మణుగూరుటౌన్, ఏప్రిల్ 4: ఓటు హక్కు ప్రాధాన్యత, వినియోగంపై మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అధికారులు, ఐకేపీ, ఐసీడీఎస్ సిబ్బందితో పాటు సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 4: ఓటు హక్కు చాలా ప్రాముఖ్యమైనదని ఎంపీడీవో మహాలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పలు పంచాయతీల్లో ర్యాలీలు నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 4 : కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో జిల్లా ఎన్నికల ప్రత్యేక అధికారి ఓటు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గురువారం ఎంపీడీవో జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తూ ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ములకలపల్లి, ఏప్రిల్ 4 : ఐసీడీఎస్ దమ్మపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో ములకలపల్లిలో గురువారం మీ ఓటు మీ భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి జ్యోతి మాట్లాడుతూ.. కొత్తగా ఓటు హక్కు కలిగిన యువకులను కలిసి ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపాలన్నారు.

పట్టభద్రుల ఓటర్లు 4.61 లక్షలు

నల్లగొండ, ఏప్రిల్ 4: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితాను నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన గురువారం విడుదల చేశారు. ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 4,61,806 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నట్లు లెక్క తేలింది. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 83,606 మంది, అత్యల్పంగా సిద్దిపేటలో 4,671 మంది ఓటర్లు ఉన్నారు. నవంబర్1, 2023 అర్హత తేదీ ఆధారంగా రూపొందించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం అనంతరం తుది ఓటరు జాబితాను ప్రకటించారు. నియోజకవర్గంలో 12 జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు, ఆర్డీఓ, తాసీల్దార్ కార్యాలయాలతోపాటు, సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో సైతం ఈ జాబితాను ప్రచురించినట్లు కలెక్టర్ తెలిపారు.

నాలుగు కేజీల గంజాయి స్వాధీనం

భద్రాచలం, ఏప్రిల్ 4: భద్రాచలం పట్టణంలో నాలుగు కేజీల ఎండు గంజాయిని పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్ ఆదేశాల మేరకు పట్టణంలో ఎస్సై పీవీఎన్ రావు ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తుండగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఇరువురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని ఆపి వివరాలు అడిగి వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా నాలుగు కేజీల ఎండు గంజాయి లభించింది. పోలీసులు వారిని వివరాలు అడుగగా ఇక్కిరి భాస్కర్ యాదాద్రి జిల్లా మోత్కూర్, పెరుమాండ్ల శ్రవణ్‌కుమార్, జీహెచ్ ఎంసీ వర్కర్, మోత్కూర్ అని తెలిపారని ఎస్సై తెలిపారు. వీరి స్నేహితుడు భరత్ గంజాయిని విక్రయిస్తుండడంతో అతనిని కలిశారు. అతను ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో రాజు వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చని తెలపడంతో వారు బుధవారం హైదరాబాద్ నుంచి చింతూరు వచ్చారు. అక్కడ రాజును కలిసి గంజాయిని కొనుగోలు చేసి ఉదయం హైదరాబాద్‌కు వెళ్లేందుకు భద్రాచలం చేరుకున్నారన్నారు. వారి వద్ద ఉన్న గంజాయిని, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించామని ఎస్సై తెలిపారు.

అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజీలో ముగిసిన వర్క్‌షాప్

పాల్వంచ, ఏప్రిల్ 4: తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో పట్టణంలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న డేటాబేస్ ప్రోగ్రామింగ్ వర్క్‌షాప్ గురువారం ముగిసింది. బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఒరాకిల్ డేటాబేస్ ప్రాముఖ్యత, పరిశ్రమల్లో డేటాబేస్ అవశ్యకత, స్ట్రక్చర్డ్ క్వరీలాంగ్వేజ్ వంటి వాటి ఉపయోగాలను టాస్క్ రీసోర్స్ పర్సన్ నరేందర్‌గౌడ్ విద్యార్థులకు వివరించారు. కళాశాల డైరెక్టర్ అవని, ప్రిన్సిపాల్ రవికుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 4: లక్ష్మీదేవిపల్లి పంచాయతీలోని విశ్వరూపా థియేటర్‌వద్ద డ్రైనేజీలో గుర్తుతెలియని మృతదేహం గురువారం లభ్యమైనట్లు లక్ష్మీదేవిపల్లి పోలీసులు తెలిపారు. ఈ మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు చెప్పారు. నల్లని చామనఛాయరంగుతో 5.10 అడుగుల ఎత్తు కలిగిన అతడు.. గీతల చొక్కా ధరించి ఉన్నట్లు చెప్పారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు.

గుండెపోటుతో హాస్టల్ నైట్ వాచ్‌మేన్ మృతి

పాల్వంచ, ఏప్రిల్ 4: పట్టణంలోని బొల్లోరుగూడెం బీసీ బాలుర వసతిగృహ నైట్ వాచ్‌మే ఆసోదు భాగ్యారావు (60) గుండెపోటు కారణంగా గురువారం విధుల్లోనే మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. బొల్లోరుగూడెం బీసీ హాస్టల్ నైట్ వాచ్‌మేన్ భాగ్యారావు రోజూ మాదిరిగానే బుధవారం రాత్రి విధులకు వచ్చాడు. హాస్టల్లోని గదిలో తెల్లవారుజామున నిద్రపోయాడు. ఉదయం పూట వంట వండే సిబ్బంది వచ్చి తట్టి లేపినా అతడు లేవలేదు. దీంతో ఈ విషయాన్ని వారు వెంటనే హాస్టల్ వార్డెన్‌కు, భాగ్యారావు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి చూసి అతడు గుండెపోటుతో మృతిచెందినట్లు నిర్ధారించారు. భాగ్యారావుకు గతంలోనే రెండుసార్లు గుండెకు స్టంట్లు వేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై బాణాల రాము కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్‌కు సీటు బెల్టు లేదని ఫైన్ వేసిన పోలీసులు!

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 4: ట్రాక్టర్ డ్రైవర్ సీటు బెల్టు పెట్టుకోలేదంటూ పోలీసులు కేసు నమోదు చేయగా.. ఆ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. సుందరరామిరెడ్డి అనే వ్యక్తి ట్రాక్టర్ నడుపుతూ వెళ్తున్న దృశ్యాన్ని గత నెల 27న పాల్వంచ మండలం నాగారంలో పోలీసులు ఫొటో తీశారు. అందులో ఆ ట్రాక్టరు డ్రైవర్ సీటు బెట్టు లేదంటూ ఫైన్ వేశారు. ఆ ఫొటోను ఈ-చలాన్ వెబ్‌సైట్‌లో పెట్టారు. ఈ దృశ్యం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ వైరల్ అయింది. ఈ విషయమై గురువారం స్థానిక ఎస్సై బీ.శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. ట్రాక్టర్‌ను పెట్రోలింగ్ సిబ్బంది ఫోటో తీసినమాట వాస్తవమేనని అన్నారు. కానీ ట్రాక్టర్ డ్రైవర్ సీటు బెల్టు పెట్టుకోలేదంటూ కంప్యూటర్‌లో పొరపాటున నమోదైందని అన్నారు.

ఇద్దరి అరెస్టు.. చోరీ ఆభరణాలు స్వాధీనం

ఆభరణాలను చూపెడుతున్న పోలీసులు

మణుగూరు టౌన్, ఏప్రిల్ 4: ఇటీవల మణుగూరులో పలు ఇళ్లల్లో చోరీకి పాల్పడిన ఇద్దరిని గురువారం పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మణుగూరు సీఐ సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పూలమార్కెట్ సెంటర్‌లో గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకున్నారు. మణుగూరుకు చెందిన గంటా ప్రవీణ్, మూట్ల రాము అనే ఇద్దరు రాత్రి సమయాల్లో తాళం వేసిన ఇండ్లలోకి చొరబడి దొంగతనాలు చేసేవారు. మొత్తం 25తులాల బంగారు ఆభరణాలు, 80 తులాల వెండి ఆభరణాలు దొంగిలించారు. వీరి వద్ద నుంచి 10 తులాల బంగారు ఆభరణాలు, 80 తులాల వెండి స్వాధీనం చేసుకున్నారు. మణుగూరుకు చెందిన మధు, సాగర్ పరారీలో ఉన్నారని, వారి వద్ద నుంచి మరికొన్ని ఆభరణాలు స్వాధీనం చేసుకోవాల్సి ఉందని సీఐ వెల్లడించారు.

గొత్తికోయల గ్రామాలకు కలెక్టర్

గూడేల్లో తాగునీటి సమస్యలపై ఆరా
పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు

గొత్తికోయలతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక

చుంచుపల్లి, ఏప్రిల్ 4: తాగునీటి సమస్యలను తెలుసుకునేందుకు భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక మండలంలోని గొత్తికోయల గూడేల్లో గురువారం పర్యటించారు. పెనగడప గ్రామపంచాయతీ జగ్గారం, మర్రిగూడెం, పాలవాగు, గడ్డిగుప్ప గొత్తికోయ గూడేల్లోకి వెళ్లి తాగునీటి సమస్యను పరిశీలించారు. తాగునీటిని వాళ్లు ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారో, ఏ సాధనాలతో తెచ్చుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆధార్‌కార్డులు, ఓటర్ కార్డులు, రేషన్‌కార్డులు, వారి పిల్లల విద్యా వైద్యం, గర్భిణుల సమస్యలు, సౌకర్యాల గురించి అడగారు. అయితే గొత్తికోయలు కూడా తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. పోడు చేసుకోవడానికి ఉన్న భూముల్లో వరి, పత్తి సాగు చేస్తున్నామని అన్నారు. చలమల తాగునీటి తెచ్చుకుంటున్నామని, ఒక్కోసారి అక్కడే చలమల నీళ్లు తాగుతున్నామన్నారు. విద్యాచందన, తిరుమలేశ్, వసంత, కృష్ణ, అశోక్‌కుమార్, సత్యనారాయణ, రఘుపతి పాల్గొన్నారు.

చెట్ల కింద కేంద్రాలు నిర్వహించొద్దు

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): అంగన్‌వాడీ కేంద్రాలను చెట్ల కింద నిర్వహించవద్దని జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూవో) వేల్పుల విజేత స్పష్టం చేశారు. సుజాతనగర్ మండలం గొల్లగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించారు. అక్కడి కేంద్రాన్ని సదరు టీచర్ చెట్టు కింద నిర్వహిస్తుండడాన్ని గమనించి సీరియస్ అయ్యారు. ఎంపీడీవో వెంకటలక్ష్మి, సీడీపీవో సలోమి, సూపర్‌వైజర్లు సుధతి, రమాదేవి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 1: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ సెక్రటరీ జి. హరిప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కొమరారంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించి గిట్టుబాటు ధరను పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.

ఫారెస్టు గార్డ్‌పై దాడి

ములకలపల్లి, ఏప్రిల్ 4: ములకలపల్లి మండలం అన్నారం ఫరిధిలో ఫారెస్టు గార్డుగా పనిచేస్తున్న పూరాపై దాడి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. అన్నారం పరిధిలోని పోడుభూముల్లో ట్రాక్టర్లతో చెరువు కట్టలు పోస్తున్నట్లు సమాచారం రావడంతో గార్డు గురువారం అక్కడకు చేరుకున్నాడు. పోడుభూముల్లో జరుగుతున్న పనులను అడ్డుకున్న గార్డుకు పోడుదారుడు చుక్కకు మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. ఈ క్రమంలో చుక్క తన చేతిలో ఉన్న పారతో గార్డు తలపై మోదడంతో గార్డు పూరకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థి ఎంపిక

చండ్రుగొండ, ఏప్రిల్ 4: మండలంలోని మద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుచున్న పోట్రు సాయి ప్రశాంత్ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యాడు. 2022-23సంవత్సరంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ నేషన్‌మన్స్ కమ్ మెరిట్ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. ప్రభుత్వం నుంచి వచ్చే రూ.12,000 స్కాలర్‌షిప్‌నకు ఓసి(జనరల్) కేటగిరి నుంచి ఎంపికయ్యారు.

వైభవంగా శ్రీనివాసుని కల్యాణం

కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

పాల్వంచ, ఏప్రిల్ 4: కాకతీయుల కాలం నాటి పురాతన దేవాలయమైన పాల్వంచ శ్రీనివాసగిరి కొండపై ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో అలివేలుమంగా సమేత శ్రీనివాసుని కల్యాణం గురువారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ సుమారు పది వేల మంది భక్తులు కొండపైకి చేరుకున్నారు. వనపర్తికి చెందిన సౌమిత్రి రామాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నగేశ్ శర్మ, ఆరుట్ల ఫణీరాజాచార్యులు స్వామివారి కల్యాణాన్ని వైభవోపేతంగా జరిపించారు.

గాయత్రీ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఆలయ వ్యవస్థాపకుడు

భద్రాచలం, ఏప్రిల్ 4: పట్టణంలోని చర్ల రోడ్డు రాజుపేటలో గల శ్రీరామ గాయత్రి ఆలయంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేక పూజలు జరిపారు. పూనెం వీరభద్రం, కడియం శ్రీను, గోవర్ధన వెంకటేశ్వరరావు, మామిడి వీరభద్రం, కాకరాల శర్మ పాల్గొన్నారు.

కక్షసాధింపులకు పాల్పడితే ఊరుకోం..

మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా, తాటి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 4 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని, ఇలాంటి కక్షసాధింపులకు పాల్పడితే తగిన బుద్ధిచెబుతామని మాజీ ఎమ్మెల్య